# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 213 | వరంగల్ | గురువారం, 14 మే 2026 | పేజీలు : 02




## నీట్ పరీక్ష రద్దు సిగ్గుచేటు

- బీఆర్ఎస్వీ నియోజకవర్గం కోఆర్డినేటర్ పోశాల పవన్ గౌడ్

2 లో

# కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి

- ధాన్యం దిగుమతి, రవాణా వేగవంతం చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** బుధవారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కుందారం, దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను, అయ్యంగారిపల్లి, గూడూరు, ఘనపూర్ (స్టేషన్) మండలంలోని శివునిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్రస్థాయిలో సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లను, ఇప్పటివరకు కేంద్రాలకు వచ్చిన ధాన్యం, అందులో ఎంత కొనుగోలు చేశారు? ఎంత మిల్లులకు తరలించారు? లారీల గురించి కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.







**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

కుందారంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా కలెక్టర్ పరిశీలించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఉపాధి హామీ పనులను సైతం సందర్శించారు. అనంతరం కలెక్టర్ కూలీలతో ముచ్చటించారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**బచ్చన్నపేట, జనగామ, పాలకుర్తి వాణి :** బుధవారం అడిషనల్ కలెక్టర్ బెన్ షా లోం మిత్ర మిల్లు (బచ్చన్నపేట మండలం ) ని సందర్శించారు. ఆన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం గా అయ్యేందుకు సరిపడా హమాలీ లని పెట్టుకోవాలని మిల్ యాజమాన్యంని ఆదేశించారు. బచ్చన్నపేట మండలం చిన్న రామంచర్ల లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో ఎలాంటి సమస్య లు రాకుండా సాఫీగా పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.





## బాధిత కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి, పాలకుర్తి వాణి: పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాదరాజు మల్లయ్య ఆకస్మికంగా మరణించారు. మరణవార్త తెలిసినా వెంటనే స్థానిక బమ్మెర గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్యప్రశాంత్, ఉప సర్పంచ్ బత్తిని సురేష్ వారితో కలిసి పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ వారి నివాసానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెందోట వెంకటాచారి, బొంకురి ఐలయ్య , పాలకుర్తి ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ వంగాల అశోక్, జోగు ఆంజనేయులు, పెరపు యాదగిరి, నాందేటి ఎల్లయ్య, బింకూరి యాకయ్య, జోగు ఎల్లయ్య, సుగురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి గ్రామదేవతలకు క్షీరాభిషేకం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం బికియానాయక్ తండాలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. తొలిరోజూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామదేవతలకు క్షీరాభిషేకం చేశారు. పూజలు నిర్వహించారు.



## కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** స్టేషన్ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గ బాధ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) కోరారు. ఈ మేరకు బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, కూలీలకు అవసరమైన తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగకుండా చూడాలని, రైతులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష రద్దు సిగ్గుచేటు

### బీఆర్ఎస్వీ నియోజకవర్గం కోఆర్డినేటర్ పోశాల పవన్ గౌడ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని బిఆర్ఎస్వి విభాగం పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోశాల పవన్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైంది తెలిపారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది అన్నారు. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారింది ఆవేదన వ్యక్తం చేశారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ కావడం వ్యవస్థలో ఉన్న దారుణమైన లోపాలను బయటపెట్టిందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. దీని వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.



## బాధిత కుటుంబానికి అమ్మ ట్రస్ట్ ఆసరా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గట్ల వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించి, 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ పాల్గొని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఆసరా కల్పించడం, ఆత్మ సంతృప్తినిస్తుందని తెలిపారు. పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన సింగ శ్రీలత మహేందర్ రాజ్ కి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి క్రిష్ జన్మదిన వేడుకలు

పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి : అఖిల, రెడ్డి దంపతుల చిన్నారి క్రిష్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా తల్లిదండ్రులు చిన్నారిచే కేక్ కోయించి బంధువులకు పంచిపెట్టారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341